క్లుప్తంగా

పశుపక్ష్యాదుల కోసం చలివేంద్రాలు



బోట్‌క్లబ్ వద్ద చలివేంద్రం ప్రారంభోత్సవం అనంతరం మజ్జిగను పంపిణీ చేస్తున్న సద్గురువు ఉమర్ ఆలీషా

కాకినాడ రూరల్: పక్షులు, పశువుల కోసం చలి వేంద్రాలు స్థాపించి జీవ వైవిధ్యాన్ని పరిరక్షించాలని పిఠాపురానికి చెందిన శ్రీ విశ్వ విజ్ఞాన విద్యాధ్యాత్మిక పీఠాధిపతి, సద్గురువు డాక్టరు ఉమర్ ఆలీషా పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్ బోట్‌క్లబ్ ఉద్యానవనం వద్ద ఉమర్ ఆలీషా రూరల్ డవలప్‌మెంట్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జేఎన్‌టీయూకే వీసీ ప్రసాదరాజుతో కలిసి శుక్రవారం ఉదయం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమర్ ఆలీషా మాట్లాడుతూ చలివేంద్రం ద్వారా మజ్జిగను ఈ మార్గంలో రాకపోకలు సాగించేవారికి ఏర్పాటు చేశామన్నారు. అలాగే పశువులు, పక్షులు కోసం వేర్వేరుగా చలివేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూకే డైరెక్టరు డాక్టరు మురళీకృష్ణ, జైన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భవర్‌లాల్ జైన్, విజయ్ జైన్, కవి శిరీష, హుస్సేన్ షా తదితరులు పాల్గొన్నారు. అనంతరం భవర్‌లాల్ జైన్, విజయ్ జైన్‌లు సద్గురువు ఉమర్ ఆలీషాను ముత్యాల దండ వేసి సత్కరించారు.

గ్రామసభలతో అభివృద్ధికి కార్యాచరణ



కొరిపల్లి గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీఓ స్వప్న

కరప: గ్రామ సమగ్రాభివృద్ధికి ప్రణాళిక రూపొందించేందుకే గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ కర్రె స్వప్న అన్నారు. కొరిపల్లిలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో సర్పంచ్ పలివెల నాగేశ్వరరావు తాగునీటి సరఫరా, పారిశుధ్యం, పన్నుల వసూళ్లు తదితర అంశాలపై తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు దేవిశెట్టి సూర్యప్రకాష్, గ్రామకార్యదర్శి పి.ఉమామహేశ్వరి , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. నడకుదురులో సర్పంచ్ దేగల లలితకుమారి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఈఓ పీఆర్డీ ఎస్‌వీ శ్రీనివాసరావు, కార్యదర్శి పీఎస్‌వీ బ్రహ్మానందం తదితరులు పలు తీర్మానాలు చేశారు. తహసీల్దార్ పి.శ్రీనివాసరావు, ఆర్ఐ పేపకాయల మాచరావు, ఏపీఓ ఈ.వెంకటరమణ, మండల ఇంజినీరింగ్ అధికారి జి.శైలజ, ఏపీఎం ఎంఎస్‌బీ దేవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ వి.వర్ధన్ తదితర అధికారులు తమకు కేటాయించిన గ్రామాల్లో సర్పంచ్‌లు, కార్యదర్శులతో కల్సి గ్రామసభలు నిర్వహించారు.

వైద్య శిబిరం అభినందనీయం

కాకినాడ రూరల్: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఏపీయుసీ), చేయూత సంస్థ ఆధ్వర్యంలో ట్రస్ట్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల కోసం శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. విద్యాశాఖాధికారి అన్నపూర్ణ ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగ, ఉపాధ్యాయులు అనేక ఒత్తిళ్లకు లోనై అనారోగ్యాల బారిన పడుతున్నారని, ఇటువంటి తరుణంలో వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని ట్రస్ట్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఎండీ కళ్యాణ్ చక్రవర్తిని సత్కరించారు. చేయూత సంస్థ అధ్యక్షుడు రవికుమార్, ట్రస్ట్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామకృష్ణ, ఏపీయూసీ రాష్ట్ర కార్యదర్శి శాస్త్రి, జిల్లా అధ్యక్షుడు చలపతి, పీఆర్‌టీయూ అధ్యక్షుడు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానం భూముల పరిశీలన

అన్నవరం: స్థానిక రత్నగిరి దేవస్థానానికి వివిధ గ్రామాల్లో ఉన్న వ్యవసాయ భూములను ఆలయ ఈఓ ఎస్ఎస్ చంద్రశేఖర్ అజాద్ శుక్రవారం పరిశీలించారు. దేవస్థానానికి కాకినాడ రూరల్ మండలంలోని తిమ్మాపురంలో 40.15 ఎకరాలు, శంఖవరం మండలం గొంది గ్రామంలో 34.33 ఎకరాలు, చెందుర్తిలో హైవేను ఆనుకుని 150 ఎకరాలు , సంపర గ్రామంలో 75 సెంట్ల భూమి ఉంది. ఈ భూములను ఈఓ చంద్రశేఖర్ అజాద్ పరిశీలించారు. వీటిలో ఏయే పంటలున్నాయి, కౌలు ఎంత వస్తుంది తదితర విషయాలను అధికారులు ఈఓకు వివరించారు. మిగిలిన గ్రామాల్లోని భూములను కూడా ఆయన శని, ఆదివారాల్లో పరిశీలిస్తారని అధికారులు తెలిపారు. ఈ నెల 18న దేవదాయ, ధర్మాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆలయాల భూముల వివరాలపై సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో ఈఓ ఈ భూములు పరిశీలించినట్టు తెలిపారు. దేవస్థానం ఏసీ రమేష్ బాబు, సూపరింటిండెంట్ బలువు సత్యశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మరిడమ్మకు ప్రత్యేక పూజలు

పెద్దాపురం: మరిడమ్మ అమ్మవారికి శుక్రవారం బంగారు, వెండి పుష్పాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ట్రస్టీ చింతపల్లి బ్రహ్మాజీ, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సీహెచ్‌వీ రామ్మోహనరావుల ఆధ్వర్యంలో అమ్మవారి ప్రత్యేక అభిషేకాలు, చండీహోమంతో పాటు బంగారు పుష్పాలతో పూజలు చేయగా, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మహోన్నతుడు అంబేడ్కర్

- ఎమ్మెల్యే కురసాల కన్నబాబు
- ఊరూ వాడా ఘనంగా జయంత్యుత్సవాలు



కాకినాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కురసాల కన్నబాబు



అంబేడ్కర్ విగ్రహం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ద్వారంపూడి. చిత్రంలో కౌడా చైర్‌పర్సన్ చంద్రకళాదీప్తి, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షురాలు శివప్రసన్న

కాకినాడ రూరల్: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ మహోన్నతుడని ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అన్నారు. రమణయ్యపేట వైద్యనగర్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం నియోజవర్గంలో రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు డీఎల్‌డీఓ నారాయణమూర్తి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఏఈ వాసుదేవరావు, సీనియర్ నేత గోపుశెట్టి బాబ్జీ తదితరులతో కలసి అంబేడ్కర్‌కు నివాళులర్పించి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. నియోజవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, జెడ్పీటీసీ నురుకుర్తి రామకృష్ణ, పుల్ల కోటేశ్వరరావు, గగారిన్, తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎస్పీలో..

కాకినాడ మూడో బెటాలియన్ ఏపీఎస్పీ క్యాంప్‌లో అడిషనల్ కమాండెంట్ సీహెచ్ భద్రయ్య ముఖ్య అతిథిగా హాజరై అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఏపీఎస్పీ గేట్ వద్ద కేకు కట్ చేసి పిల్లలకు, పెద్దలకు పంచారు. అడిషనల్ డీఎస్పీ ఎల్.అర్జున్, అసిస్టెంట్ కమాండెంట్లు సత్యం, టి.రవి, ఆర్ఐలు రఘుబాబు, రామకృష్ణ, దాస్, గణేష్, యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాలలో..

తిమ్మాపురంలో సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ, వైస్ ఎంపీపీ బందిలి విరీష, అచ్చంపేట జంక్షన్‌లోని నన్నయ ఎంఎస్ఎన్ క్యాంపస్‌లో ప్రిన్సిపాల్ కమల ప్రియ, అధ్యాపకులు, విద్యార్థులు, సర్పవరం జంక్షన్‌లో బోట్‌క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో కుమార్ రాజా, అడబాల రత్న ప్రసాద్ తదితరులు అంబేడ్కర్‌కు నివాళులు అర్పించారు. అలాగే హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆర్మీ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ జమ్మలమడక నాగమణి, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు కర్రి భామిరెడ్డి, తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. నవసేన ట్రస్ట్ చైర్మన్ షర్మా, గ్లోబల్ హెల్పింగ్ ఆర్మీ ఫౌండేషన్ స్వరూప్, రాజా, నాగేంద్ర, రాకేష్, తదతరులు నివాళులర్పించారు.

చిరస్మరణీయుడు డాక్టర్ అంబేడ్కర్

కరప: సమాజంలోని అసమానతలు తొలగించేందుకు పాటుపడిన భారతరత్న, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సామాజిక విప్లవకారుడని, చిరస్మరణీయుడని ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా మండలంలోని పెనుగుదురు, కరప, వేళంగి, కూరాడ, పెద్దాపురప్పాడు తదితర గ్రామాల్లో శుక్రవారం ఆయన స్థానిక నాయకులతో కలసి అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులు అర్పించారు. జి.భావవరం సర్పంచ్ రొక్కాల గణేష్, మండల అంబేడ్కర్ యువజన సేవాసంఘం అధ్యక్షుడు చిన్నం వెంకటేశ్వరరావు తదితరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కురసాల మాట్లాడుతూ అంబేడ్కర్ స్ఫూర్తితో సీఎం జగన్ సంక్షేమ పాలన చేస్తున్నారని అన్నారు. అంతరం వేళంగిలో సర్పంచ్



ఆనంద నిలయంలో బాలలతో ఎస్పీ సతీష్‌కుమార్

సవిలే నీలిమ, ప్రముఖ దళిత రచయిత సవిలే రాజేష్ దంపతుల ఆధ్వర్యంలో అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. పెద్దాపురప్పాడులో అంబేడ్కర్ యువజన సేవాసంఘం ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. జెడ్పీటీసీ సభ్యుడు యాళ్ల సుబ్బారావు, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, వైస్ ఎంపీపీ బొమ్మిడి వీర్రాఘవులు, పెంకే సత్తిబాబు, సాదే లోహిదాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కరపలో సర్పంచ్ సాదే ఆశాజ్యోతి దంపతులు పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ సుబ్బారావు, ఎంపీడీఓ కర్రె స్వప్న కార్యాలయం సిబ్బంది నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పి.శ్రీనివాసరావు, రామకంచిరాజునగర్‌లో బేడ, బుడగజంగం హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు బైలపాటి నూకరాజు, సర్పంచ్ ఆశాజ్యోతి, రాయుడు శ్రీనివాస్ తదితరులు నివాళులు అర్పించారు.

అంబేడ్కర్ చరిత్ర స్ఫూర్తిదాయకం

కాకినాడ లీగల్: అంబేడ్కర్ చరిత్రను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కాకినాడ మూడో అదనపు జిల్లా జడ్జి పి.కమలాదేవి అన్నారు. స్థానిక కాకినాడ బార్ అసోసియేషన్ హాలులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కేక్‌ను జిల్లా జడ్జి కమలాదేవి కట్ చేశారు. ఆమె మాట్లాడుతూ వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించిన అంబేడ్కర్ దేశంలో బడుగు బలహీన వర్గాలు సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో బలమైన రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. ఆమెతో పాటు నాలుగో అదనపు జిల్లా జడ్జి ఎం. హరినారాయణ, పోక్సో కోర్టు న్యాయమూర్తి ఎల్.వెంకటేశ్వరరావు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్ష, కార్యదర్శులు ఏలూరి సుబ్రహ్మణ్యం, కె.శంకుసింగ్, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు నరహరిశెట్టి రవికృష్ణ, అడ్‌హాక్ కమిటీ సభ్యులు మహమ్మద్ జవహర్ ఆలీ,ఎ.వెంకటేష్, టీపీఆర్ చంద్రశేఖర్,కే.ఆర్.వీ భద్రరాజు , ఎస్ దిలీప్ ,న్యాయమూర్తులు, న్యాయవాదులు అంబేదడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయంలో..

కాకినాడ: వైఎస్సార్ సీపీ నగర కార్యాలయంలో పార్టీ అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కౌడా చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, ఎమ్మెల్సీ అభ్యర్థి కర్రి పద్మశ్రీ, మాజీ డిప్యూటీ మేయర్ పసుపులేటి వెంకటలక్ష్మి, రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి రావూరి వెంకటేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ నల్లబెల్లి సుజాత, పలువురు ఎస్సీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబా సాహెబ్‌కు ఘన నివాళి

కాకినాడ క్రైం: జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్, అదనపు ఎస్పీలు శ్రీనివాస్, సత్యనారాయణ సహా డీఎస్పీలు అంబికా ప్రసాద్ తదితరులు అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ తన బృందంతో కలిసి నగరంలో సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం ఆనంద నిలయాన్ని సందర్శించి అంబేడ్కర్ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు.



వృద్ధాశ్రమానికి నిత్యావసర వస్తువులు అందజేసిన కెనరా బ్యాంక్ ఉద్యోగులు

జీజీహెచ్ పోర్టికోలోని అంబేడ్కర్ విగ్రహానికి జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ హేమలతాదేవి, డీసీఎస్ఆర్ఎంఓ డాక్టర్ అనిత, అసిస్టెంట్ ఆర్ఎంవో డాక్టర్ రాహుల్, అడ్మిన్ డాక్టర్ యమున సహా ఏపీఎన్‌జీవో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, కాకినాడ పట్టణ అధ్యక్షుడు అజీజ్, నర్సింగ్ సూపరింటెండెంట్ సంధ్యారాణి, ఏపి మెడికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుడ్డిగ స్వామిబాబు తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు.అలాగే డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో రోణంకి రమేష్ ఆధ్వర్యంలో వైద్యాధికారులు ప్రభాకర్, సత్యనారాయణ, రవికుమార్, ఎస్‌వో విజయలక్ష్మి, డీఎంవో భాస్కరరావు, డెమో ప్రసాద్‌రాజు తదితరులు అంబేడ్కర్‌కు నివాళులు అర్పించారు.

దివ్యాంగ పాఠశాలలో..

కాకినాడ కల్చరల్: స్థానిక బలుసు సాంబమూర్తి దివ్యాంగ బాలికల ఆశ్రమ పాఠశాల ఆవరణలో ఇగ్నైటెడ్ హెల్పింగ్ మైండ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ పేరపు నాగగౌతమ్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థినులకు నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేశారు.

జేఎన్‌టీయూకేలో..

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): జేఎన్‌టీయూకేలో శుక్రవారం అంబేడ్కర్ విగ్రహానికి వీసీ డాక్టర్ జీవీఆర్ ప్రసాద్‌రాజు నివాళులర్పించారు. భారత దేశ నిర్మాణంలో ఆయన పాత్ర కీలకమని వీసీ అన్నారు. ముఖ్య అతిథిగా విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ జేబీ రాజు మాట్లాడుతూ సమానత్వానికి అంబేడ్కర్ విశేషమైన కృషి చేశారన్నారు. రెక్టార్ కేవీ రమణ, రిజిస్ట్రార్ సుమలత, లైజాన్ ఆఫీసర్ కుమారస్వామి, వర్సిటీ అధ్యాపకులు, డైరెక్టర్లు పాల్గొన్నారు. అలాగే తపాలా కార్యాలయంలో అంబేడ్కర్‌కు పోస్టల్ సూపరిండెంట్ దాసరి నాగేశ్వర రెడ్డి నివాళులు అర్పించారు.

వృద్ధాశ్రమానికి కెనరా బ్యాంకు సిబ్బంది వితరణ

బాలాజీచెరువు: మానవీయ ఫౌండేషన్ వృద్ధాశ్రమానికి కెనరా బ్యాంక్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం శుక్రవారం చేయూత నిచ్చింది. అంబేడ్కర్ జయంతి సందర్భంగా బ్యాంక్ ఏజీఎం జీఎన్‌బీ ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్ర పటానికి నివాళులర్పించారు. వృద్ధాశ్రమానికి అవసరమయ్యే వంటసామగ్రి, నిత్యావసర వస్తువులు అందజేశారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం కార్యదర్శి సుధీర్‌కుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ స్ఫూర్తితో సీఎం జగన్ పాలన

జయంతి సభలో ఎమ్మెల్యే ద్వారంపూడి

కాకినాడ: అంబేడ్కర్ ఆశయసాధనకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి ఎన్నో చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా గొడారిగుంటలో స్థానిక నాయకులు బల్ల సూరిబాబు ఆధ్వర్యంలో రూ.10 లక్షలతో నిర్మించిన అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులు అర్పించారు. కౌడా చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, మాజీ కార్పొరేటర్లు కంపర బాబి, నల్లబెల్లి సుజాత తదితరులు పాల్గొన్నారు.

సీవైఎఫ్ వేడుకల్లో..

అంబేడ్కర్ జయంతి సందర్భంగా సీవైఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బీహెచ్‌వీ మూర్తిరాజు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి పాల్గొని కేక్‌కట్ చేశారు. స్థానిక హెలికాన్ టైమ్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ జమ్మల మడక నాగమణి, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు దడాల జాషువాగిరి, సీవైఎఫ్ సలహాదారులు విలియమ్స్, న్యాయవాది శామ్యూల్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా..



అంబేడ్కర్‌కు నివాళులు అర్పిస్తున్న విప్పర్తి

కాకినాడ సిటీ: అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్క పౌరుడికి ప్రాథమిక హక్కులు అందేలా సీఎం జగన్ పని చేస్తున్నారని జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. శుక్రవారం జెడ్పీ కార్యాలయంలో జెడ్పీటీసీ సభ్యులు, సిబ్బందితో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. విద్య, వైద్యం నిరుపేదలకు అందేలా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. వైస్ చైర్మన్ బుర్రా అనుబాబు, జెడ్పీ సీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణ, డిప్యూటీ సీఈవో ఎ.రమణారెడ్డి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, పరిపాలనాధికారులు, కార్యాలయపు అధికారులు పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో బీవీ రమణ, సిబ్బంది, డీఈవో కార్యాలయంలో ఆర్‌జేడీ నాగమణి, డీఈవో అన్నపూర్ణ, ఎన్‌జీవో హోంలో ఎన్‌జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్‌కు నివాళులు అర్పించారు. పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అసోసియేషన్ నాయకులు అంబేడ్కర్‌కు నివాళులు అర్పించారు.

ధర్మవరంలో గడప గడపకూ..



తమ్మవరంలో చీర నేతను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కురసాల కన్నబాబు

కాకినాడ రూరల్: మండలంలోని ధర్మవరం పంచాయతీ పరిధిలోని మార్కండేయపురం, ఎస్సీపేటల్లో ఎమ్మెల్యే కురసాల కన్నబాబు గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. స్థానిక మహిళలను సమస్యలు అడిగి తెలుసుకుని కమ్యూనిటీ హాలు నిర్మాణానికి హామీ ఇచ్చారు. గత నాలుగేళ్ల కాలంలో అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మండల పరిషత్ పాఠశాల ప్రాంగణంలో రూ.25 లక్షలతో నిర్మిస్తున్న మోడల్ కమ్యూనిటీ హాల్‌ను ఆయన పరిశీలించారు. జాంధానీ మగ్గాలను, చీర నేతను పరిశీలించారు. డీఎల్‌డీవో నారాయణమూర్తి, ఎంపీడీవో శ్రీనివాస్, మండల ఇంజినీర్ వాసుదేవరావు, తమ్మవరం ఉసర్పంచ్ గొల్లపల్లి దొరబాబు, తమ్మవరం సీనియర్ నాయకులు గోపిశెట్టి బాబ్జి, గొల్లపల్లి సత్తిరాజు, గొల్లపల్లి సత్తిబాబు, పండూరు ఎంపీటీసీ నందిపాటి శ్రీనివాసు, సొసైటీ అధ్యక్షుడు సత్తిబాబు, పండూరు ఉపసర్పంచ్ వలవల వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి వీరబాబు, వైఎస్సార్ సీపీ తమ్మవరం నాయకులు దర్గాజీ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయలు, పాలు, పెరుగు సరఫరాకు టెండర్ల ఆహ్వానం

సామర్లకోట: స్థానిక పంచారామ క్షేత్రం బాలాత్రిపుర సుందరి సమేత కుమార రామభీమేశ్వరస్వామి ఆలయంలో నిత్య అన్నదాన పథకానికి కూరగాయలు, పాలు, పెరుగు మే ఒకటి నుంచి 31 వరకు సరఫరా చేయడానికి టెండర్లు స్వీకరిస్తున్నట్లు ఆలయ ఈఓ డి.నాగమల్లేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెండరులో పాల్గొనే వారు కూరగాయలకు రూ.ఐదు వేలు, పాలు, పెరుగుకు రూ.ఐదు వేలు ధరావత్తు చెల్లించాలన్నారు. కూరగాయలకు రూ.ఆరు లక్షలు, పాలు, పెరుగు రూ.ఐదు లక్షల వరకు విలువ ఉంటుందన్నారు. ఈ నెల 15వ తేదీ లోపుగా టెండర్లు వేయాలన్నారు.

ఫిషింగ్ హార్బర్‌పేటలో రహదారి నిర్మాణం



రహదారి నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మత్స్యకార నాయకుడు మోషే తదితరులు

కాకినాడ రూరల్: వాకలపూడి గ్రామ పరిధిలోని ఫిషింగ్ హార్బర్‌పేటలో రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఇటీవల గడప గడపకూ మన ప్రభుత్వంలో ప్రజలు ప్రస్తావించిన సమస్య మేరకు ఎమ్మెల్యే కురసాల కన్నబాబు ఆదేశాలతో సుమారు రూ.12 లక్షలతో ఈ రహదారి నిర్మాణ పనులు చేపట్టారు. మత్స్యకార నాయకుడు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సంగాడి మోషే పనులను శుక్రవారం ప్రారంభించారు. జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ కరీం బాషా తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి కృషి



ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి

కాకినాడ: ముస్లిం మైనార్టీలకు దివంగత నేత వైఎస్సార్ అందించిన నాలుగుశాతం రిజర్వేషన్ల వల్ల ఎంతో మంది ఉన్నత ఉద్యోగాలు సాధించి స్థిరపడ్డారని ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. స్థానిక సాంబమూర్తినగర్‌లోని హబీబియా మసీదులో శుక్రవారం సాయంత్రం జరిగిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి సైతం ముస్లిం మైనార్టీలు ఎల్లప్పుడూ అండగా నిలవాలన్నారు. వైఎస్సార్ సీపీ మైనార్టీసెల్ రీజనల్ కో-ఆర్డినేటర్ అబ్దుల్‌బషీరుద్దీన్, ఆల్ ఇండియా మిల్లి కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు ఖాదరీ, జిల్లా మైనార్టీసెల్ ప్రతినిధులు, బాషా, ఖాలీద్‌బిన్‌వలీ పాల్గొన్నారు.

ఇంటింటా 'జగనన్నే మా భవిష్యత్తు'

- ఉత్సాహంగా పాల్గొంటున్న పార్టీ కేడర్



రామారావుపేటలో పర్యటిస్తున్న పార్టీ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న తదితరులు

కాకినాడ: నగరంలో 'జగనన్నే మా భవిష్యత్' ఉత్సాహంగా సాగుతోంది. శుక్రవారం నగరంలోని ఏటిమొగ, గోళీలపేట, రామారావుపేట, రామకృష్ణారావుపేట తదితర ప్రాంతాల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. రామారావుపేట ప్రాంతంలో వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న ఆధ్వర్యంలో ఇంటింటా విస్తృత ప్రచారం చేసి సీఎం జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. 28వ వార్డు సూర్యనారాయణపురం ప్రాంతంలో మాజీ డిప్యూటీ మేయర్ పసుపులేటి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో, ఎమ్మెల్సీ అభ్యర్థి కర్రి పద్మశ్రీ కొండయ్యప్రాంతంలో పర్యటించి వైఎస్సార్ సీపీ ప్రశ్నావళిపై ప్రజాభిప్రాయాలను స్వీకరించారు. ఆయా నివాసాల వద్ద పార్టీ పంపిన స్టిక్కర్లను అతికించడంతో పాటు, ఇంటి యజమానుల మొబైళ్ల నుంచి ప్రభుత్వ పాలనకు సంఘీభావం తెలియజేస్తూ మిస్డ్‌కాల్ ఇస్తున్నారు.

అగ్నిమాపక సేవలు భేష్

- కమిషనర్ డాక్టర్ మహేష్ రవిరాల
- వారోత్సవాలు ప్రారంభం




అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కమిషనర్ మహేష్‌కుమార్ తదితరులు

కాకినాడ: అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయమని నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ మహేష్‌కుమార్ రవిరాల అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. స్థానిక రామారావుపేటలోని జిల్లా అగ్నిమాపకశాఖాధికారి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ తరపున అగ్నిపమాకశాఖకు ఎటువంటి తోడ్పాటు అవసరమైనా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వివిధ ఘటనల్లో మృతి చెందిన అగ్నిమాపక సిబ్బందికి ఆయన నివాళులర్పించారు. జిల్లా అగ్నిమాపక అధికారి సురేంద్ర మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాలను ఈ నెల 20వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు. అదనపు అగ్నిమాపక అధికారి ఏసుబాబు, ఉద్యోగులు పాల్గొన్నారు.

నాణ్యమైన తాగునీరు అందించండి

- కమిషనర్ డాక్టర్ మహేష్
- వేసవి జలాశయాల సందర్శన



వాటర్ వర్క్స్ విభాగాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ మహేష్‌కుమార్

కాకినాడ: సమృద్ధిగా ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకుని నాణ్యమైన మంచినీటిని ప్రజలకు అందించేలా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ మహేష్‌కుమార్ రవిరాల వాటర్‌వర్క్స్ అధికారులను ఆదేశించారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చే అరట్లకట్ట, సామర్లకోటలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లను శుక్రవారం ఆయన సందర్శించారు. జలాశయాల్లో నీటి సామర్థ్యం, నీటి నిల్వ తదితర అంశాలపై ఆరా తీశారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో వాటర్‌వర్క్స్ అధికారులతో కమిషనర్ సమావేశమై తాగునీటి సమస్య రాకుండా తీసుకోవలసిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఇన్‌చార్జి ఎస్ఈ ఎం.వెంకట్రావు, వాటర్‌వర్క్స్ డీఈ ప్రభాకర్, ఏఈ రమేష్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలకూ ప్రాధాన్యం



జాతీయస్థాయి పతకాలు సాధించిన క్రీడాకారులతో భామిరెడ్డి తదితరులు

నాగమల్లితోట జంక్షన్: తల్లిదండ్రులు తమ పిల్లలకు చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం కల్పించాలని కాకినాడ బ్యాడ్మింటన్ సంఘ చీఫ్‌ప్యాట్రన్ కర్రి భామిరెడ్డి తెలిపారు. సంఘ అధ్యక్షుడు బి.కృష్ణమూర్తి అధ్యక్షతన జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ సంఘ సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. కృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ ఏడాది సంఘం ఆధ్వర్యంలో జాతీయ స్థాయి పోటీల నిర్వహణకు తీర్మానించామన్నారు. సంఘ గౌరవ అధ్యక్షుడు చంద్ర గోవిందరాజు, కర్రి భామిరెడ్డి సహాయ సహకారాలతో పోటీలు నిర్వహిస్తామన్నారు. భామిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ప్రోత్సాహంతో జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీలు కాకినాడ వేదికగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. అనంతరం ఈ ఏడాది జాతీయస్థాయిలో పతకాలు సాధించిన శ్రీనివాస్, కోయరాజు, రామకృష్ణలను సత్కరించి, నగదు బహుమతులు అందజేశారు. మాస్టర్స్ అథ్లెటిక్స్ సంఘ కార్యదర్శి బాపిరాజు, కోశాధికారి బుద్ధరాజు సత్యనారాయణ రాజు, సీనియర్ అథ్లెట్ కాంతారావు, పీఆర్ కళాశాల విశ్రాంత అధ్యాపకులు కృష్ణారెడ్డి, స్వామి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.